జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 14 | మార్చి | 2025 ◆ పేజీలు : 5

# రంగుల కేళి... హోలీ..!



- మోదుగపూల వసంతాహేళ
- వసంతంలో తొలి పండుగ
- వేడుకలకు సిద్ధమైన చిన్నా.. పెద్దా..
- సహజ రంగులే మేలు
- రసాయనాల తో హాని -నేడే హోలీ..!

రంగుల పండగ రానే వచ్చింది. శిశిరను సాగనంపుతూ వసంతానికి ఆహ్వానించే సందర్భంలో వచ్చే హోలీ వేడుకకు సమయమైంది. ప్రకృతితో అనుబంధం పెనవేసుకున్న రంగుల కేళి హోలీ అడుకోవడానికి చిన్నా.. పెద్దా తేడా లేకుండా సిద్ధమయ్యారు. నూతన నవధాన్యాలతో తయారు చేసిన వంటకాలను మత, మతారాలకు అలంకరిస్తారు. ఊరి పొలిమేర వరకు వాయిద్యాల మధ్య ఊరేగిస్తూ తీసుకెళ్తారు. సంస్కృతి సంప్రదాయ బద్ధంగా భక్తి, శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి దహనం చేస్తారు.

2 లో..

◆ ఇల్లందు, ప్రజాజ్యోతి

# అంబులెన్స్... దుర్వినియోగం





- పేషెంట్స్ కోసమా, కార్మికుల కోసమా
- కే ఓసికి 2 బస్సులు సరిపోవట్లేదా
- ప్రత్యామ్నాయంగా అంబులెన్స్ ను వాడుతున్నారా
- అధికారులకు తెలిసే జరుగుతుందా అనే అనుమానాలు?
- కార్మికులను తరలించే సమయంలో ప్రమాదం జరిగితే?
- జిఎం గారూ జర దృష్టి సారించరూ!

**ఇల్లందు, మార్చి 13, ప్రజాజ్యోతి :** సింగరేణి సంస్థలో కార్మికులకు ప్రమాదాలు జరిగితే ఉపయోగించే అంబులెన్సులు దుర్వినియోగానికి గురవుతుందనే విషయం కళ్లకు కనిపిస్తుంది. సింగరేణి వాహనం ఓసి కార్యాలయం వద్ద ఉండాల్సినట్లు నిబంధనలు ఉన్నప్పటికి సిబ్బంది వాటిని కోయగూడెం నుంచి టేకులపల్లి బోడు రోడ్డు సెంటర్ వరకు కార్మికులను తరలిస్తున్నారు. కార్మికులను తీసుకెళ్ళమని చెబితే నిబంధనలను చెబుతూ డ్రైవర్లతో ఏమైనా సూటిగా మాట్లాడడం వల్లనే కార్మికులను తరలిస్తున్నారా అనేది అర్థం కానీ పరిస్థితి. దింతో వేరే గత్యంతరం లేక తీసుకెళ్ళుతున్నట్లు తెలుస్తుంది. ఇల్లందు నుంచి కోయగూడెం ఓసికి కార్మికుల రవాణా కోసం సంస్థ 2 బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది. ఒకవేళ ఆ 2 బస్సులు సరిపోక ప్రత్యామ్నాయంగా అంబులెన్సు లో తరలిస్తున్నారా అనేది ప్రశ్నార్థకంగా ఉంది. ఇలా కార్మికులను అంబులెన్స్ లో తరలిస్తున్న అధికారులకు తెలిసి జరుగుతుందా అనే అనుమానాలు సైతం వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా కోయగూడెం ఓసి నుంచి టేకులపల్లి బోడు రోడ్డు సెంటర్ వరకు అంబులెన్స్ లో కార్మికులను దింపుతున్న సమయంలో అక్కడే సింగరేణి సంస్థకు చెందిన

మిగతా 2 లో...

## ట్రైబల్ మ్యూజియం సరికొత్తగా ముస్తాబు చేయాలి

- ఐటీడీఏ పీవో రాహుల్.



**భద్రాచలం, మార్చి 13 (ప్రజాజ్యోతి):** ఆదివాసీ గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు కనుమరుగుకాకుండా అందరికీ గుర్తుండిపోయేలా మ్యూజియంను చూడుగానే కొత్త అనుభూతి కలిగేలా సుందరంగా ముస్తాబు చేయాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. గురువారం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం పనులను ఆయన పరిశీలించారు ట్రైబల్ మ్యూజియం పనులు చివరి దశన చేరుకున్నాయని, 22వ తేదీలోగా పనులు పూర్తిచేసి శ్రీరామనవమి నాటికి ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. పాతకాలపు ఇల్లు నిర్మాణం పూర్తిస్థాయిలో చేపట్టడం జరిగిందని,

మిగతా 2 లో...

# నాడు నాటుడు... నేడు నరుకుడు



- అవగాహన లోపమా.... అయితే ఏంటి అనుకున్నారా..?
- నీడనిచ్చే చెట్టుకు ...నిత్య నరకం
- హరితహారం వృక్షాలకు విద్యుత్ షాక్
- నేలమట్టం అవుతున్న వందలాది వృక్షాలు...

**ములకలపల్లి, మార్చి 13, ప్రజాజ్యోతి:** పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను ప్రవేశ పెడుతూ చెట్లను రక్షించడం కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నాయి.మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం.. అంటూ తెలంగాణ ప్రభుత్వం సైతం లక్షలు వెచ్చించి రోడ్డు వెంట ఏవిన్యూ ప్లాంటేషన్ లో మొక్కలు నాటి వాటిని రక్షించటానికి ప్రత్యేక చర్యలు చేపడుతోంది..... ఇదంతా ఏంటి....ఎందుకూ అనుకుంటున్నారా..... అసలు విషయం చర్చిద్దాం...రండి.... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంతలా పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తుంటే..మండలంలోని విద్యుత్ శాఖ అధికారులకు మాత్రం అవేమి పట్టినట్టులేవని ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు...జగన్నాథపురం పంచాయితీ లో హరితహారంలో భాగంగా దశాబ్దాల కాలంలో నాటిన మొక్కలు ప్రస్తుతం వృక్షాలుగా మారి ఆ రహదారి వెంట ప్రయాణం చెసే ప్రయాణికులకు ఆహ్లాదంతో పాటు ఆనందాన్ని పంచుతున్నాయి.. అటువంటి చెట్లను నిర్లక్ష్యంగా నరికేస్తూ విద్యుత్ శాఖ అధికారులు ఆనందం పొందుతున్నారు. వారి అవగాహన లోపానికి చెట్లు కరెంట్ షాక్

మిగతా 2 లో...

## పెళ్లికొడుకు కానున్న... భద్రాద్రి రామయ్య

- నేడు రామయ్యకు డోలోత్సవం, వసంతోత్సవం
- మిథిలా స్టేడియంలో తలంబ్రాల తయారీ శ్రీకారంకు ఏర్పాట్లు
- అంకురార్పణ నిర్వహించిన వైదిక సిబ్బంది
- తలంబ్రాల తయారీకి నేడు శ్రీకారం.



**భద్రాచలం, మార్చి 13 (ప్రజాజ్యోతి):** దక్షిణ అయోధ్య భాసిల్లుతున్న భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారు నేడు వెళ్లికొడుకు కానున్నారు. ఏప్రిల్ 6న శ్రీ సీతారామ చంద్రస్వామి వారికి కల్యాణం

మిగతా 2 లో...

# ట్రైబల్ మ్యూజియం సరికొత్తగా ముస్తాబు చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

కోయకల్చర్కు సంబంధించి పెయింటింగ్ చిత్రాలు చివరిదశకు వచ్చాయని, పండుగలకు సంబంధించి చిత్రాలు, చిత్రీకరణ జరుగుతుందన్నారు. బాక్స్ క్రికెట్ గ్రౌండ్ బోటింగ్ చెరువు, ఆర్చరీ గ్రౌండ్ పనులు సోమవారం నాటికి పూర్తవుతాయన్నారు. ట్రైబల్ మ్యూజియం సందర్శించే పర్యాటకులు, భక్తులకు గిరిజన వంటకాలకు సంబంధించి స్టాల్స్ అందుబాటులో ఉంచడం జరుగుతుందని, గిరిజన వంటకాలతో పాటు చైనీస్ ఫుడ్, కోయకల్చర్ బొమ్మలు సందర్శకులు కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గిరిజన కల్చర్కు సంబంధించి ప్రతి ఆంకు తెలుసుకునేలా చరిత్ర ప్రదర్శించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ , ఈఈ చంద్రశేఖర్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, డీఈ హరీష్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, ఏఎసీవో నర్సింగరావు, ఏపీవో పవర్ వేణు, డీఎస్ఓ ప్రభాకర్రావు, ఈవో జీపీ శ్రీనివాసరావు, హెచ్ వో చిట్టిబాబు, మ్యూజియం ఇన్చార్జ్ వీరాస్వామిలు పాల్గొన్నారు.

# నాడు నాటుడు... నేడు నరుకుడు

(మొదటి పేజీ తరువాయి...)

కొట్టి నేలమట్టం అవుతున్నాయి. మండలంలోని మూకమామిడి ప్రాజెక్టు వద్ద నిర్మిస్తున్న ఏకలవ్య పాఠశాలకు జగన్నాధపురం పంచాయితీ లోని విద్యుత్తు సబ్ స్టేషన్ నుంచి అధికారులు కొత్తగా విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ విద్యుత్తు లైను అవసరమే కాదని ఎవరు అనరు.. ఈ విద్యుత్ లైన్ జగన్నాధపురం నుంచి మూకమామిడి ప్రాజెక్టు వద్ద ఉన్న ఏకలవ్య పాఠశాల వరకు ఆర్ అండ్ బి రహదారి వెంబడి సుమారు 5 కిలోమీటర్లు మేరకు కొత్తగా విద్యుత్తు లైన్ ఏర్పాటుకు అధికారులు అంచనా వేశారు. అధికారులు అంచనా రూపకల్పనలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని , రహదారికి కొద్ది పాటి దూరంగా విద్యుత్తు లైను అంచనా వేసి పనులు చేపట్టినట్లయితే వందలాది వృక్షాలు నేడు నేలమట్టం అవేవి కావని ప్రజలు బహిరంగ విమర్శలు చేస్తున్నారు. అధికారులు, గుత్తేదారు నిర్లక్ష్యంగా వ్యవహరించి, వృక్షాల మధ్యలో విద్యుత్తు లైన్ ఏర్పాటు చేసి దశాబ్దాల నాటి వందల సంఖ్యలో భారీ వృక్షాలను నేలమట్టం చేస్తున్నారని మండిపడుతున్నారు. ఒక్క చెట్టు నరికితేనే వందలాది కేసులు పెడతామని బెదిరించే అటవీ అధికారులు వందల వృక్షాలు నేలమట్టం అవుతున్న ఎందుకు మౌనం వహిస్తున్నారో ..సంబంధిత శాఖల అధికారులకే తెలియాలి.. ఇప్పటికైనా అటవీశాఖ, పంచాయతీతో పాటు పలువురు అధికారులు స్పందించి చెట్లను కాపాడాలని పర్యావరణ ప్రేమికులు కోరుకుంటున్నారు. ఇదే విషయమై పంచాయతీ కార్యదర్శి ఇబ్రహీం ను వివరణ కోరగా ఏవిన్యూ ప్లాంటేషన్ చెట్లను నరికే విషయం ఉదయం తెలిసిందని, వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి చెట్లను నరకవద్దని విద్యుత్తు శాఖ అధికారులకు, గుత్తేదారు కు సూచించామని చెట్లు నరికిన విషయంపై ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని ఆయన తెలిపారు.

# పెళ్లికొడుకు కానున్న భద్రాద్రి రామయ్య

(మొదటి పేజీ తరువాయి...)

నిర్వహించనుండగా హోలీ పండుగ రోజున స్వామివారికి ముత్తైదువులు రోట్లో పసుపుకొమ్ములు దంచి పెండ్లికొడుకును చేయడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఇందులో భాగంగా శుక్రవారం రామాలయంలో డోలోత్సవం, వసంతోత్సవం నిర్వహించమందుగా గురువారం అంమూర్తాం నుంచి పవిత్ర జలాలను తీసుకొచ్చి యాగశాలలో హోమం నిర్వహించారు. నేడు స్వామి వారి కల్యాణ పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ సమయంలో పసుపు దంచడం, తలంబ్రాలు కలిపి పనులు చేపట్టనున్నారు. అదేవిధంగా సామూహిక పూజను సైతం నిర్వహించనున్నారు.

- **తలంబ్రాల తయారీకి నేడు శ్రీకారం..**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి కల్యాణ తలంబ్రాల తయారీకి నేడు శ్రీకారం చుట్టనున్నాడు. ఈ ఏడాది 300 క్వింటాళ్లకు పైగా తలంబ్రాలు సిద్ధం చేసి భక్తులకు అందజేయాలనే లక్ష్యలతో దేవస్థానం అధికారులు ఏర్పాట్లు భాగంగా నేడు 25 క్వింటాళ్ల తలంబ్రాలను ముత్తైదువుల సమక్షంలో భక్తులతో కలిసి తయారు చేయనున్నారు. ఈ తలంబ్రాల తయారీని డిక్షించేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు భారీ ఎత్తున తరలిరాగముతో మీబట్టారు. అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మిథిలా స్టేడియం ఆవరణలో తలంబ్రాల తయారీ ప్రక్రియను నిర్వహించమన్నారు.



# రంగుల కేళి.. హోలీ...!

**ఇల్లందు, మార్చి 13, ప్రజాజ్యోతి:** రంగుల పండగ రానే వచ్చింది. శిశిరను సాగనంపుతూ వసంతానికి ఆహ్వానించే సందర్భంలో వచ్చే హోలీ వేడుకకు సమయమైంది. ప్రకృతితో అనుబంధం పెనవేసుకున్న రంగుల కేళి హోలీ ఆడుకోవడానికి చిన్నా.. పెద్దా తేడా లేకుండా సిద్ధమయ్యారు. నూతన నవధాన్యాలతో తయారు చేసిన వంటకాలను మత, మతారాలకు అలంకరిస్తారు. ఊరి పొలిమేర వరకు వాయిద్యాల మధ్య ఊరేగిస్తూ తీసుకెళ్తారు. సంస్కృతి సంప్రదాయ బద్ధంగా భక్తి, శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి దహనం చేస్తారు.

- **సంబరాల కేళి.. ఆనందాల హోలీ**

స్నేహితులు, బంధువులు, ఆత్మీయులు, అనురాగాలను పంచుకుంటూ.. రంగులను చల్లుకునేందుకు సమాయత్తం అయ్యారు. కాముని పూర్ణిమ శుక్రవారం రంగులమయం కానుంది. పండుగకు అవసరమయ్యే వివిధ రకాల రంగులు చల్లుకుంటారు. కుడుకల పేర్లు, చక్కెర బెండ్లు ఒకరినొకరు పంచుకుంటారు. హోలీ అనేది రంగుల పండగ. హిందువుల వసంత కాలంలో



వచ్చే ఈపండుగను భారత దేశంలోనే కాకుండా నేపాల్, బంగ్లాదేశ్, ప్రవాస భారతీయులు సైతం జరుపుకుంటారు. పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ లలో ఈ పండుగను దోల్ యాత్ర, బసంత–ఉత్సబ్ అని అంటారు. హోలీ పండుగను బ్రాబ్ ప్రాంతంలో భగవంతుడైన కృష్ణునికి సంబంధిత ప్రదేశాలైన మధుర, బృందావనం, నందగాల్, బర్సానాలలో ఎంతో ఘనంగా జరుపుకుంటారు. దుల్ హేతి, దులంది, దులేంది అని కూడా పిలిచే ముఖ్యమైన రోజు హోలీ ఉత్సవం రోజున ప్రజలు రంగుల పొడిని, రంగు నీళ్లను ఒకరిపై ఒకరు జల్లుకుంటూ సంతోషంగా గడుపుతారు. హోలీ ముందు రోజున హిరణ్యకశ్యుని చెల్లెలైన హోలీక అనే రాక్షసి బొమ్మకు నిప్పంటిస్తుంది. దీనిని హోలీక దాహన్, చోటి హోలీ అని కూడా అంటారు. హిరణ్యకశకుని చెల్లెలు హోలీక అనే రాక్షసి ప్రహ్లాదుడిని మంటలలో వేసినప్పుడు దైవాలీలలతో తప్పించుకుంటాడు. అందుకే భోగి మంటలు అంటిస్తారు. హోళిక ఈ మంటలలో దహనమవుతుంది. కానీ విష్ణువుకు పరమ భక్తుడైన ప్రహ్లాదుడు, అతని అపార భక్తి తో ఎలాంటి గాయాలు కాకుండా తప్పించు కుంటాడు. మన రాష్ట్రంలో హోలీక దహన్ ను కామ దహనం అంటారు. ఇది సాధారణంగా శీతాకాలం చివర్లో ఫిబ్రవరి, మార్చి నెలల తదుపరి వారా ల్లో వచ్చే చివరి ఫాల్గుణ మాసం పౌర్ణమి రోజున జరుపుకుంటారు. వయసుతో సంబంధం లేకుండా చిన్నా, పెద్దాలందరు ఎంతో



సంతోషంగా హోలీ జరుపుకుంటారు. చిన్నారుల కోసం మార్కెట్ లో వారి అభిరుచికి తగ్గట్టుగా పలు బొమ్మ స్ప్రేయర్లు పిల్లలను అమితంగా ఆకట్టుకుంటున్నాయి. పట్టణానికి చెందిన రంగుల వ్యాపారులు పెద్ద ఎత్తున రంగుల దుకాణాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. హోలీ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని, రసాయన రంగులతో జాగ్రత్తగా ఉండాలని కంటి వైద్య నిపుణులు సూచిస్తున్నారు. పూర్వం సహృదయంలో గులాల్, పూల రేకులు ఉపయోగించి ప్రకృతి సిద్ధమైన రంగులను వాడేవారు. కానీ నేడు పండుగ స్వరూపం మరచి కృత్రిమ రంగులతో హోలీ జరుపుకుంటున్నారు. ఏది ఏమైనా హోలీ పండుగను సంతోషంగా జరుపుకునేందుకు అంత సిద్ధమయ్యారు.

# మూడవ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నిరాహార దీక్షలు




**భద్రాచలం టౌన్, మార్చి 13, ప్రజాజ్యోతి:** భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కొరకు చేపట్టిన నిరాహారదీక్ష మూడో రోజుకు చేరుకుంది. దీక్షా శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన కనుక శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, ఎస్సీ వర్గీకరణ చేసిన తర్వాతే నూతన ఉద్యోగ ప్రక్రియ అమాలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాష్ట్ర ఎస్సీ ఉప కులాలను అన్నిటిని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుండే సుహాసిని, తిప్పనపల్లి సమత, బొక్క రాంబాబు కారుమంచి సతీష్, తోకల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం

**భద్రాచలం టౌన్, మర్చి 13, ప్రజా జ్యోతి :** ప్రయాణికుల నుంచి సలహాలు, సూచనల కోసం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందని ఆయన చెప్పారు. డిపో పరిధిలోని ప్రయాణికులు తమ సమస్యలను, సలహాలు, సూచనలు కూడా తెలప వచ్చని



అన్నారు . ఈ సదావకాశాన్ని వినియోగించుకోవడం కోసం 9959225960 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

# అంబులెన్స్ దుర్వినియోగం




(మొదటి పేజీ తరువాయి...)

ప్రైవేటు బస్సు ఉండడం గమనార్హం. సంస్థ నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టానుసారంగా అంబులెన్సు ను కార్మికులను తరలించడానికి అధికారికంగా వినియోగిస్తున్న సిబ్బంది, అందుకు పరోక్షంగా సహకరిస్తున్న అధికారులపై యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై ఏరియా జీఎం ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

- **అంబులెన్స్ లో కార్మికులను తరలించే సమయంలో ప్రమాదం సంభవిస్తే..?**

నిబంధనలకు విరుద్ధంగా అంబులెన్స్ లో కార్మికులను తరలించే సమయంలో గనిలో ఏదైనా ప్రమాదం సంభవించి అంబులెన్స్ అత్యవసరమైన సందర్భంలో అధికారులు ఏం చేస్తారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. రూల్స్ ను పక్కాగా పాటిస్తుందని సింగరేణికి ఉన్న పేరు కాస్త ఇలా ఇష్టానుసారంగా అంబులెన్స్ దుర్వినియోగం చేస్తుండడం చెప్పుకోదగ్గ విషయం. గతంలో సైతం అంబులెన్స్ ను క్వారీలోకి పంపించిన విషయంలో భారీ దుమారమే చెలరేగింది. అయినప్పటికీ అవి ఏమీ పట్టనట్లుగా ఇలా వ్యవహరిస్తున్న తీరు అధికారులు ఏం సమాధానం చెబుతారనేది వేచి చూడాలి.



# వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలపొద్దు

- ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాని దిష్టిబొమ్మ దగ్ధం
- ఖబర్దార్ డీకే అరుణ
- ఆదివాసీలకు నష్టం చేస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదు
- టిఏజిఎస్ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య.



**భద్రాచలం టౌన్, మర్చి 13, ప్రజా జ్యోతి:** గురువారం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణం పాల కేంద్రంలో పార్లమెంట్ సమావేశంలో ఎంపీ డి.కే అరుణ మాట్లాడుతూ బోయ వాల్మీకిలను తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ జాబితాలోకి కలపాలని వ్యాఖ్యానించినందుకు నిరసనగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో భద్రాచలం పాల కేంద్రం నందు నిరసన తెలిపి ఎంపీ డి.కే అరుణ దిష్టి బొమ్మ దగ్ధం చేసారు. అనంతరం పట్టణ అధ్యక్షులు సోయం జోగారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ వాల్మీకి బోయాలను ఎస్టీ జాబితాలో కలపాలని బిజెపి ఎంపీ డీకే అరుణ పార్లమెంట్ సమావేశాల్లో మాట్లాడిన మాటలు వెనుకకు తీసుకోవాలని లేదంటే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆదివాసీల అందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఖబర్దార్ డీకే అరుణ అని హెచ్చరిక చేశారు. ఇప్పటికే ఉన్న ఆదివాసీల హక్కులు ఉన్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి ఉద్యోగ ఉపాధి ఇవ్వక అనేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అట్లాంటిది మళ్లీ కొత్త కులాలను వాల్మీకి బోయాలను ఎస్టీ జాబితాలో కలిపితే భవిష్యత్తు బిజెపి పార్టీకి ఆ ప్రజాప్రతినిధులకు మనుగడ ఉండదని హెచ్చరించారు. ఎటువంటి తెగ సాంప్రదాయం లేని వారిని కలపడం సరికాదని, గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో చెల్లప్ప కమిషన్ ఏర్పాటు చేసిన అప్పుడు కూడా భద్రాచలం ఐటిడిఎ పరిధిలో ఏర్పాటుచేసిన మీటింగ్ లో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం కలపొద్దని చెల్లప్ప కమిషన్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, ఆనాడు ఆయన మాట్లాడుతూ వాల్మీకి బోయాలను మీ తెగ సాంప్రదాయం ఏంటి అని అడిగినప్పుడు వాళ్లు చెప్పలేని పరిస్థితి వారు మాట్లాడుతూ మాకు ఎటువంటి తెగ సాంస్కృతి సాంప్రదాయాలు లేవని మేము అడవికి వెళ్లి వేటాడి అమ్ముకోవడమే మా సంప్రదాయం తెగ గోత్రాలు లాంటివి ఏమీ లేవు అని చెప్పడం జరిగింది అన్నారు. దీనిపై స్పందిస్తూ చెల్లప్ప కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ ఎస్టి తెగ అంటేనే సంస్కృతి సాంప్రదాయాలు పండగలు కట్టుబాటులు ఉంటాయి అని, మీ వాల్మీకి బోయలకు ఎటువంటి సంస్కృతి సాంప్రదాయాలు ఆచారాలు లేకుంటే మీరు ఎట్లా ఎస్టీ తెగకు చెందుతారని ఆనాడు ఆయన చెప్పారని, అట్లాంటిది మళ్లీ ఎంపీ డీకే అరుణ పార్లమెంట్ సమావేశంలో మాట్లాడడం ఆదివాసీలకు తీవ్ర ద్రోహం చేసినట్టేనని విమర్శించారు. ఆదివాసీలందరూ ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని ప్రతి గ్రామంలో డీకే అరుణ దిష్టిబొమ్మలను తగలబెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాచలం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీను, తుష్టి సుబ్బారావు, కుంజా విజయ, రవ్వ సారిక, మడకం జోగారావు, కొర్స రవి,కె. చంద్ర ప్రసాద్, కోడి నాగేంద్ర, ఎస్ దేవరాజ్, మనోజ్ కుమార్, నందకిషోర్, జి. పండు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి



**చుంచుపల్లి, మార్చ్ 13, ప్రజాజ్యోతి:** చుంచుపల్లి మండలం, ధన్బాద్ గ్రామపంచాయతీలో ఉన్న సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో 7వ తరగతి చదువుతున్న పి.జయ ప్రకాష్ పాల్, 5వ తరగతి చదువుతున్న జయ ప్రశాంత్ పాల్ ఈ నెల 1, 2 తేదీ లలో హైదరాబాదులోని యూసఫ్ గూడా ఇండోర్ స్టేడియంలో జరిగిన 13వ ఓపెన్ స్టేట్ లెవెల్ ఇంటర్ స్కూల్ థ్వైకొండ ఛాంపియన్షిప్ 2025 పోటీల్లో గెలుపొందారు. మాస్టర్ పి. జయ ప్రకాష్‌పాల్ జూనియర్స్ అండర్ 14 సంవత్సరాల స్పారింగ్ విభాగంలో కాంస్య పతాకం, మాస్టర్ పి. జయ ప్రశాంత్ పాల్, సబ్ జూనియర్స్ అండర్ 12 సంవత్సరాల స్పారింగ్ విభాగంలో కాంస్య పతాకం సాధించారు. గురువారం స్కూల్ ప్రిన్సిపాల్ వీరిద్దరిని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో జాతీయస్థాయి పోటీల్లో మరెన్నో పథకాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రశాంత వాతావరణంలో హోలీ వేడుకలు జరుపుకోవాలి



**ఇల్లందు, మార్చి 13, ప్రజాజ్యోతి :** హోలీతో పాటు రంజాన్ పండుగ ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను కోరారు. గురువారం స్థానిక విలేకరులతో డిఎస్పి మాట్లాడుతూ ప్రజలకు హోలీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగను ఆనందోత్సవాలతో సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. హోలీ పండుగ అనంతరం గ్రామాలలో ఉండే చెరువులు, కాలువలలో స్నానం చేసే విద్యార్థులు, యువకులు జాగ్రత్తలు తీసుకొని స్నానం చేయాలని పేర్కొన్నారు.

## మైలారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమం



**ఆళ్ళపల్లి, మార్చి13, ప్రజాజ్యోతి :** ఆళ్ళపల్లి మండల పరిధిలోని మైలారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో గురువారం వార్షికోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ప్రధానోపాధ్యాయులు జోగా రాంబాబు అన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏజిహెచ్ఎస్ అనంతోగు ప్రధానోపాధ్యాయులు భద్రమ్మ మేడం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు.జోగా రాంబాబు, పాఠశాల సాహ ఉపాధ్యాయులు కుమార్, రాజా, వివిధ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు రామయ్య, రమేష్, రవి, లాలయ్య, కృష్ణ, లక్ష్మి నారాయణ, సోమ్లా, రాము, రామయ్య, సమ్మయ్య, బిక్షమయ్య పాల్గొన్నారు .

## పేద ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండానే



**ఇల్లందు, మార్చి 13, ప్రజాజ్యోతి :** పేద ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండానేనని, ఈ ప్రాంతంలో భూములను పంచిన చరిత్ర సిపిఐ పార్టీదేనని సిపిఐ రాష్ట్రసమితి సభ్యుడు కె.సారయ్య అన్నారు. గురువారం ఇల్లందు పట్టణ సిపిఐ 15వ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టులు విశాల దృక్పథం కలిగి ఉంటారని, సిపిఐ పార్టీ భారతదేశంలో ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిందని ఇప్పటివరకు దేశంలో ఏ పార్టీ 100 సంవత్సరాల చరిత్ర కలిగి లేదన్నారు. ప్రజలలో మమేకమై అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కాలంలో 10 లక్షల ఎకరాలు భూస్వాముల భూములను పేదలకు పంచిపెట్టిందని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారని వారి తరపున పోరాడి సమస్యలు పరిష్కరించేందుకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందన్నారు. శాఖ కార్యదర్శిగా ప్రసాద్, సహాయ కార్యదర్శిగా బోడ రవిలను ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్, బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్ రావు, మాజీ కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, నాయకులు బొల్లి కొమరయ్య, ప్రసాద్, షెక్ వలీ, చెరుకు సారయ్య, కమటం చంద్రకళ, శ్రీలక్ష్మి, పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ వేడుకలు



**ఇల్లందు, మార్చి 13, ప్రజాజ్యోతి :** పట్టణంలోని ఎమ్మార్జీ నారాయణ హై స్కూల్ లో గురువారం హోలీ పండుగను పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగులు చల్లుకోని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఒంగూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బందికి, ఇల్లందు పట్టణ, మండల ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తమ పాఠశాలలో ప్రతి ఒక్క పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడు వెంకటేశ్వర్లు మృతి పార్టీకి తీరని లోటు



**ఇల్లందు, మార్చి 13, ప్రజాజ్యోతి :** టీడీపీ సీనియర్ నాయకుడు మూడు వెంకటేశ్వర్లు మృతి పార్టీకి తీరని లోటని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ పేర్కొన్నారు. గురువారం టేకులపల్లి మండలంలోని మూడు తండాలోని మూడు వెంకటేశ్వర్లు గురువారం దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూల చల్లి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ మూడు వెంకటేశ్వర్లు తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడని, పార్టీలో వారందరికీ ఆయన ఆదర్శంగా నిలిచారని, ఎందరో పార్టీ మారిన కానీ వెంకటేశ్వర్లు పార్టీని అంటి పెట్టుకోని ఉన్నారని తెలిపారు. వెంకటేశ్వర్లు ఈ ప్రాంతంలో ఎంపీటీసీగా పనిచేసి అభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డారని తెలిపారు. మూడు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు, వారి కుమారుడు కృష్ణ టిడిపి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారని, వారి కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు, సీనియర్ టీడీపీ నాయకులు శ్యామ్ తీవారి, కారు నర్సన్న, మాటేలా రత్నాకర్, శ్యామ్ సుందర్, అయ్యోరి నాగరాజు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు



**ఇల్లందు, మార్చి 13, ప్రజాజ్యోతి :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను గురువారం మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిలివేరి సత్యనారాయణ, ఎస్. రంగనాథ్, మహమ్మద్ జాఫర్ హుస్సేన్, ఘాజీ, గిన్నారపు రాజేష్, సత్తాల హరి కృష్ణ, చాంద్ పాషా, నారపాక వసంత్, బజారు సత్యనారాయణ పాల్గొన్నారు.

## మహబూబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇన్చార్జిగా భూక్య వెంకటేష్



**టేకులపల్లి, మార్చి 13, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి జిల్లాల వారిగా నూతన ఇన్చార్జిలను గురువారం నియమించారు. అందులో భాగంగా మహబూబాద్ జిల్లా నూతన యూత్ కాంగ్రెస్ ఇన్చార్జిగా ఇల్లందు నియోజవర్గ ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ భూక్య వెంకటేష్ ను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ మహోన్నతమైన బాధ్యతలను అప్పగించినందుకు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఇల్లందు నియోజకవర్గ ప్రజలు, టేకులపల్లి మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహబూబాద్ జిల్లా నూతన యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ నీయమితులైన భూక్య వెంకటేష్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏఐకేఎంఎస్ నాయకుల అక్రమ అరెస్టులు, ఖండిస్తున్నాం!

- ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్.





**టేకుల ప ల్లి, మార్చి1 3, ప్రజాజ్యోతి :** ఏఐకేఎంఎస్ నాయకుల అక్రమ అరెస్టులు ఖండిస్తున్నామని ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్, సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు గురువారం అన్నారు. ఈ సందర్భంగా వారు కిసాన్ సంయుక్త మోర్చా ఎస్.కెయం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న ఏఐకేఎంఎస్–ఐఎఫ్టియు మండల నాయకులను ఎట్టి నరసింహారావు, మేకల వినోద్ లను అక్రమంగా అరెస్టు చేశారని వారు ఆరోపించారు. స్వేచ్ఛగా మాట్లాడొచ్చని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, పంట పండించే రైతులకు సబ్సిడీని ఇవ్వాలని, వ్యవసాయ నూతన చట్టాలను రద్దు చేయాలని రైతులకు జరిగే అన్యాయాలపై గళం విప్పేందుకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రైతుల పక్షాన పోరాడుతున్న వారిని అక్రమంగా అరెస్టు చేయడం భావ్యం కాదని, ప్రభుత్వ పెద్దలు రైతులకు న్యాయం చేస్తున్నారనుకుంటే, అక్రమంగా అరెస్టు చేయడం దేనికి అని వారు ప్రశ్నిస్తున్నారు. రైతులకు అన్యాయం జరుగుతుంది అంటేనే వారి పక్షాన పోరాడడానికి ఎర్రజెండా నీడలో ఉన్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులైన మేము పోరాడుతామని తెలిపారు. అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

# ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**ఇసుక రవాణాకు అనుమతులు తప్పనిసరి – ఎస్ ఐ**





**టేకులపల్లి, మార్చి 12, ప్రజాజ్యోతి :** ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లుగా టేకులపల్లి ఎస్ఐ పోగుల సురేష్ తెలిపారు. ఎస్ఐ పూర్తి కథనం ప్రకారం గురువారం ఉదయం బొమ్మనపల్లి గ్రామం సమీపాన పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ముర్రేడు వాగు నుంచి రెండు ట్రాక్టర్ల ఇసుక లోడింగ్ చేసుకొని వస్తుండగా ట్రాక్టర్లను ఆపి అనుమతి పత్రాలు చూపించమని ఎస్సై అడగగా వారి వద్ద ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో రెండు ట్రాక్టర్లను అదుపులో తీసుకొని టేకులపల్లి స్టేషన్ తరలించి వాటిని సీట్ చేసి,పట్టుకున్న రెండు ట్రాక్టర్ల డ్రైవర్లు, ఓనర్స్ పై కేసులు నమోదు చేసినట్లుగా ఎస్ ఐ తెలిపారు. మండలంలో అధికారుల అనుమతులు లేకుండా అక్రమంగా ముర్రేడు, మండలంలోని తదితర వాగుల్లో ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ఈ పెట్రోలింగ్ లో పోలీస్ సిబ్బంది రమణ, భాను నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాఎలక్ట్రిషన్ ఇంజనీర్ నాగశేషు కు సన్మానం



**టేకులపల్లి, మార్చి13, ప్రజాజ్యోతి :** ఇల్లందు ఏరియా కేఓసిలో ఫీట్ ఆఫీస్ ప్రాంగణం నందు ఉన్న కళా వేదికలో లీలా కృష్ణ, ఇల్లందు బీసీ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఇల్లందు బీసీ అసోసియేషన్ నూతన లైజెన్ ఆఫీసర్ గా నియమితులైన గోడెండ్ల నాగశేషుకు గజ మాల వేసి, శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేసించి కార్యదర్శి యస్.వి.యస్. యన్. రాజు మాట్లాడుతూ... రెండు సంవత్సరాల నిరీక్షణ కాంగ్రెస్ పార్టీ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి మేనేజంగ్ డైరెక్టర్ శ్రీ బాలరాంనాయక్ కృషి ఫలి గా యావత్ సింగరేణి అన్ని ఏరియాలలో లైజెన్ ఆఫీసర్ ని నియమించుకోన్నారు.ఈ సందర్భంగా వారికీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసారు. అసోసియేషన్ ని బలోపేతానికి, కమిటీలు వేసుకొని బలోపేతం చేద్దాము అని అన్నారు.ఈ సందర్భంగా అసోసియేషన్ కోసం కార్యాలయాని కూడా ఏర్పాటు చేసుకోవాలి అన్నారు.ఉపాధ్యక్షులు సాంబయ్య మాట్లాడుతు. అసోసియేషన్ పరముగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తాము.ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు మాట్లాడుతూ కోయగూడెంలో ఎలక్ట్రికల్ ఇంజనీర్ గా పని చేస్తున్నా నాగశేషు కి లైజెన్ ఆఫీసర్ రావటమ్ శుభపరిణమము అని కొనియాడారు,కార్మికుల సమస్య లను తన దృష్టికి తీసుకు వస్తే న్యాయపరముగా పరిష్కరిస్తాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు, పులి పూర్ణచందర్ రావు, ట్రజరర్ యాదగిరి, కోయగూడెం మేనేజర్ శ్రీ సవారభ సుమన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ శివశంకర్. యస్సి, ఎస్టీ లైజెన్ ఆఫీసర్ వుడేం బ్రమ్మం,యస్ ఓ శ్రీకాంత్, ఏఐటీయూసీ నుండి వెంకటేశ్వర్లు సర్వర్. ఐ ఎన్ టి యు సి నుండి అశోక్,భూక్యా నాగేశ్వరావు, శ్రీనివాస్, బాసు, సూరి, కోరిపెల్లి నాగేశ్వరావు, చారి,శివ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి

- ఆదివాసి మహిళా నేతల డిమాండ్.



**భద్రాచలం టౌన్, మార్చి 13, ప్రజాజ్యోతి :** తెలంగాణ ఉద్యమంలో యువత అగ్రభాగంలో పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించినప్పటికీ, ప్రభుత్వం వారి భవిష్యత్తును నిర్లక్ష్యం చేస్తోందని ఆదివాసి సంక్షేమ పరిషత్ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు కుంజా రమాదేవి, మహాజన సమితి ఆదివాసి మహిళా రాష్ట్ర కన్వీనర్ కంగాల రమణకుమారి ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం కేంద్రంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాలకు సంబంధించి సాగినా, ప్రస్తుత ప్రభుత్వాలు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. చదువు అనంతరం యువతకు ప్రభుత్వమే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, కానీ ప్రస్తుతం వారిని నిరుద్యోగంతో అవస్థలు పడేలా చేస్తున్నారన్నారు. తెలంగాణలో నిరుద్యోగం తీవ్రస్థాయికి చేరుకుందని, యువత భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతుందన్నారు. ప్రభుత్వాల అనాలోచిత విధానాలు ప్రజలపై భారం పెంచుతున్నాయని, రాష్ట్రానికి అవసరంలేని పథకాలు ప్రవేశపెట్టి అసలైన సమస్యలపై దృష్టి సారించడం లేదని విమర్శించారు. మద్యం మాఫియా, ఇసుక మాఫియా, బియ్యం మాఫియా, మెడికల్ మాఫియా, నిషేధిత మత్తు పదార్థాల మాఫియా పెరిగిపోతున్నాయనే ఆరోపణలు చేశారు. బడా పెట్టుబడిదారులకు తెలంగాణ పగ్గాలు అప్పగించడంతో ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని, సామాజిక అంశాల్లో క్రమంగా దుష్ప్రభావం కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించి తెలంగాణ ఆకాంక్షను నిలబెట్టాలని వారు డిమాండ్ చేశారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

**భద్రాచలం, మార్చి 13 (ప్రజాజ్యోతి ):** భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధాన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్య బలిహరణ, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## హోలీ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**ఇల్లందు, మార్చి 13, ప్రజాజ్యోతి:** ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు గురువారం ఎమ్మెల్యే కోరం కనకయ్య హోలీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగను ప్రతి ఒక్క కుటుంబం సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# డీకే అరుణ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

- **ఆదివాసి సమితి కమిటీ డిమాండ్.**

**భద్రాచలం టౌన్, మార్చి 13 (ప్రజాజ్యోతి):** పార్లమెంట్ లో ఎం పి డీకే అరుణ చేసిన వాక్యాలు వెంటనే వెనక్కి తీసుకోవాలని భద్రాచలం ఆదివాసి కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షెడ్యూల్ తెగల జాబితాలో చేర్చడానికి ఏమాత్రం అర్హతలేని వాల్మీకి,బోయాలను షెడ్యూల్ తెగల జాబితాలో చేర్చాలని పార్లమెంట్లో మాట్లాడిన పార్లమెంట్ సభ్యురాలు డీజే అరుణ వ్యాఖ్యల్ని భద్రాచలం ఆదివాసి సమితి కమిటీ తప్పు పట్టింది,భారత రాజ్యాంగం (షెడ్యూల్ ట్రైబ్స్), ఆర్డర్ 1950 ప్రకారం షెడ్యూల్ తెగల జాబితాలో చేర్చడానికి ఉన్న అర్హతలు ఆదిమ లక్షణాలు, భౌగోళిక ఒంటరితనం, విలక్షణమైన సంస్కృతి సంప్రదాయాలు వంటి ప్రమాణాల ఆధారంగా తెగలను మాత్రమే జాబితాలో చేర్చే అవకాశం ఉన్నది. కానీ ఇవేమీ పరిగణంలోకి తీసుకోకుండా గత ప్రభుత్వం ఓట్ల రాజకీయంలో భాగంగా వాల్మీకి మరియు బోయ కులాలను షెడ్యూల్ తెగల జాబితాలో చేర్చడం కోసం చెల్లప్ప కమీషన్ ను నియమించిందని, కమిషన్ ముందు ఆదివాసి సంఘాల నాయకులు,మేధావులు హాజరై అనేక అభ్యంతరాలు రాతపూర్వకంగా సమర్పించి, ముక్తకంఠంతో వ్యతిరేకించడం జరిగిందని అన్నారు . కానీ భారత రాజ్యాంగం పదవిలో నుండి రాజ్యాంగం మీద కనీసం అవగాహన లేని మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ పార్లమెంట్ సాక్షిగా వాల్మీకి బోయ కులాలను షెడ్యూల్ తెగల జాబితాలో చేర్చాలని కోరుతూ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖను ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరడం దారుణమైన చర్య అని పేర్కొన్నారు. అట్టి వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకోవాలని, ఇప్పటికే చేర్చిన అర్హత లేని కులాలను తొలగించాలని డిమాండ్ చేస్తూ, ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా భారత రాజ్యాంగంలో ని 5వ షెడ్యూల్ భూభాగం యొక్క రక్షణ కోసం పార్లమెంటులో చర్చ పెట్టాలని,లేనియడల ఆదివాసి సమాజం నుండి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని భద్రాచలం ఆదివాసి సమితి కమిటీ తరపున హెచ్చరించారు.

## నూతన పంచాయతీ భవన నిర్మాణాన్ని ప్రారంభించిన జిల్లా నాయకులు కోరం సురేందర్



**టేకులపల్లి, మార్చి 13,ప్రజాజ్యోతి:** మండలంలోని కోయగూడం నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణంలో భాగంలో గా గురువారం స్లాబ్ పనులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ పూజా కార్యక్రమం నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చందర్ సింగ్, నవీన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు



**ములకలపల్లి, మార్చి13, ప్రజాజ్యోతి:** బీఆర్ఎస్ యువజన నాయకులు పుష్పాల సాయి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండి కోమరయ్య, పుష్పాల చంద్రావు, మాజీ జెడ్పిటిసి సున్నం బాబూరావు, తళ్ళపాయి మాజీ సర్పంచ్ బైట రాజేష్, ములకలపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు పుష్పాల హనుమంతు, అయితం రాజు, నాగేశ్వరరావు, శ్రీను, కంపాటి సొందు, శ్రీరాముల లక్ష్మీనారాయణ, శ్రీరాముల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీకి ఒకటి ఇంకుడు గుంట నిర్మాణానికి శ్రీకారం



**టేకులపల్లి,మార్చి13, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టేకులపల్లి మండలం నందు గల 36 గ్రామపంచాయతీ లలో గ్రామస్తులు , యూత్ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేకించి ప్రతి గ్రామపంచాయతీకి ఒక్కటి చొప్పున ఇంకుడు గుంట నిర్మాణాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా తొమ్మిదో మైల్ తండా ప్రైమరీ స్కూల్ ఆవరణలో ఎంపీడీవో గడదాసు రవీంద్రారావు ఆధ్వర్యంలో గ్రామస్తులు , యూత్ ఇంకుడు గుంట నిర్మాణం చేపట్టారు. రాబోయే రోజులలో భూగర్భ జలాలు అడుగంటే అవకాశం ఉన్నందున ప్రతి ఇంటి ఆవరణలో ఒక ఇంకుడు గుంట నిర్మాణం ఉపాధి హామీ పథకం ద్వారా కచ్చితంగా నిర్మించుకోవాలని అని అన్నారు.ప్రతి రైతు పొలంలో ఫారం పాడు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులను రైతులను వారు కోరారు. వీటి వలన వృధాగా పోయే నీటిని పై నిర్మాణల ద్వారా భూగర్భ జలాలు పైకి తీసుకురావచ్చు అని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు ఏపీఓ కాలింగ్ శ్రీనివాస్, కార్యదర్శి కృష్ణకుమారి, క్షేత్ర సహాయకుడు భద్రం గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ముందస్తు హోళీ సంబురాలు



**టేకులపల్లి, మార్చి 13, ప్రజాజ్యోతి :** మండలంలోని బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు, టీచర్స్ గురువారం ముందస్తు హోళీ సంబురాలు నిర్వహించారు. ఈ సంబురాల్లో విద్యార్థులు, టీచర్స్ సంప్రదాయ రీతిలో పసుపు, కుంకుమలతో ఎలాంటి కెమికల్ ప్రభావం లేకుండా ఈ ముందస్తు హోళీ పండుగ జరుపుకున్నారు. హోళీ పండుగ ప్రాముఖ్యత ను విద్యార్థులకు,టీచర్స్ వివరించారు. విద్యార్థులకు మీ ఇళ్ళ వద్ద అన్ని జాగ్రత్తలతో హోళీ జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ హెచ్ఎమ్ జ్యోతి రాణి,జర్పల పద్మ, నీరజా షారోన్, ఎండీమ్ కుక్ సరోజ లు పాల్గొన్నారు.

## కే ఓ సి లారీలను అడ్డుకున్న గ్రామస్తులు



**టేకులపల్లి,మార్చి13, ప్రజాజ్యోతి:** మండలంలోని కోయగూడెం ఉపరితల గని నుంచి వివిధ ప్రాంతాలకు బొగ్గు రవాణా చేస్తూ తిరుగుతున్న లారీలు,టిప్పర్ల ద్వారా వస్తున్న దుమ్ము,ధూళి తో ఇబ్బంది పడుతున్నామని సింగరేణి అధికారుల వాహనాలను రేగుల తండా గ్రామస్తులు అన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం మండల కేంద్రం దాసుతండ గ్రామపంచాయతీ పరిధిలో రేగుల తండా నుండి దాస్ తండా వరకు రోడ్డు విస్తీర్ణంలో భాగంగా పనులు మొదలుపెట్టిన గుత్తేదారి పనులు మధ్యలో ఒదిలిపెట్టడంతో నిర్మాణంలో ఉన్న రోడ్డుకు ఇరుపక్కల ఉన్న రేగులతండా, దాస్ తండా గ్రామస్తులు దుమ్ము ధూళితో తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారు. ఇట్టి విషయంపై గ్రామస్తులు అనేకసార్లు రోడ్డుపై బైఠాయించి టిప్పర్లను లారీలను అడ్డుకొని నిరసన తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని సింగరేణి అధికారులకు అనేకసార్లు వినతి పత్రాలు అందజేశారు. అయినా రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో గురువారం రేగులతండాలో ఇస్లావత్ నామానాయక్ ఆధ్వర్యంలో సింగరేణి అధికారుల వాహనాలను అడ్డుకొన్నారు . ఇట్టి విషయంపై సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం కృష్ణయ్య, స్థానిక సీఐ తాటిపాముల సురేష్ లు ఫోన్ ద్వారా వారితో మాట్లాడి మార్చి చివరి నాటికి రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యేలా చూస్తామని హామీ ఇవ్వడంతో గ్రామ ప్రజలు అడ్డుతప్పుకున్నారు. స్థానిక అధికారులు, రాజకీయ నాయకుల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ఇలా ఇబ్బంది పెట్టడం సరికాదని ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవతో సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## బీసీలకు న్యాయం చేసింది బీఆర్ఎస్సే



**భద్రాచలం, మార్చి 13 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు న్యాయం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని భద్రాచలం బీఆర్ఎస్ నాయకులు ఆకోజు సునీల్ కుమార్ పేర్కొన్నారు. భద్రాచలంలో గురువారం జరిగిన బీఆర్ఎస్ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ ముద్దుబిడ్డ దాసోజు శ్రావణ్ కుమార్ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించి బీసీ ముద్దుబిడ్డను శాసనమండలిలో అడుగు పెట్టినిచ్చిన తొలి ముఖ్యమంత్రి కేసీఆరేనని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కల్పించాల్సిందేనని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.